01ATP11_01ATP11.qxd 11-08-2023 PM 11:03 Page 1

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 12 ఆగస్టు 2023 పేజీలు : 04


# అన్ని శాఖల సమన్వయంతో కదిరి నియోజకవర్గ అభివృద్ధి

## - జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి:**

కులమత రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, అందుకు అనుగుణంగా కదిరినియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమల శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో కదిరి శాసన సభ నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రితో పాటు కదిరి శాసన సభ్యులు సిద్ధారెడ్డి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయగిరజమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్య, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతిలతో పాటు కదిరి నియోజకవర్గ తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఆయా శాఖ డిఇలు, ఎఇ, నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ప్రస్తావించి అధికారులు చర్యలు తీసుకోవాలని, నవరత్న పథకాల ద్వారా అర్హులందరికీ న్యాయం చేయాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఎంత ముఖ్యమో అవినీతి రహిత పాలన కూడా అంతేముఖ్యమన్నారు. నియోజకవర్గం ఏ రకంగా అభివృద్ధి చేశాము? మరింత అభివృద్ధి చేయడానికి ఏమేం చేయాలి అనేదానిపై సమీక్ష నిర్వహించగా, పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సిద్ధా రెడ్డి ఎంతో తాపాత్రయ పడుతున్నారని,ఆయనకు అధికారులు తోడుగా ఉండి తగిన సహయసహకారాలు అందించాలని సూచించారు. కదిరి బైపాస్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ, గాండ్లపెంట నందు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, కూటగుల్ ఆర్‌ఓబి పెండింగ్‌పై, మున్సిపల పరిధిలో హౌసింగ్‌పై, పట్నం చెరువు నందు చేపల పెంపకం, నియజోకవర్గలో 7 కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు, భూ పంపిణీ, కదిరి మండలంలో దిగ్గువాయిపల్లి గ్రామం నందు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, కుమ్మర వాండ్లపల్లి గ్రామ పంచాయతీ నందు ఇళ్ళ పట్టాల పెండింగ్, మున్సిపాలిటీ పరిధిలో ఇల్లులేని నిరుపేదలను గుర్తించి 90 రోజుల్లో కార్యక్రమం అమలుపై పలు అంశాలపై చర్చించారు. ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయడానికి నియజోకవర్గంలోని తహశీల్దార్ల ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటీలు ఏర్పాటుచేసుకొని ఆయామండలాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు నిర్మించడానికి కొరత రాకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాని, అభివృద్ధి పనుల్లో వేగవంతంచేసి పురోగతి చూపించాలని ఆదేశించారు. సమావేశంలో వివిధ రకాల సమస్యలు, అభివృద్ధి పనులపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఎమ్మెల్యే అందించిన సూచనలు, సలహాలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కదిరి బైపాస్ రోడ్డు భూసేకరణపై ఆర్‌డిఓ, తహశీల్దార్‌లు సమగ్ర పర్యవేక్షణ జరిపి నివేదికలు జిల్లా సంయుక్త కలెక్టర్‌కు అందజేయాలన్నారు. ప్రభుత్వానికి అవార్డుల కొరకు నివేదికలు అందించడం జరుగుతుందని, ఎక్కడా కూడా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. భూమి లేని నిరుపేదలను 2740 మందిని గుఇర్తించి 3,855 ఎకరాలు పంపిణీ చేయడానికి అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం తెలిపిందని, ఆగస్టు 17వ తేది నుండి 19వ తేది వరకు నియోజకవర్గంలో భూసేకరణ అంశంపై సమగ్రంగా చర్చించి క్షేత్రస్థాయిలో తిరిగి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.



మంత్రికి జ్ఞాపికను బహూకరిస్తున్న దృశ్యం

ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.1500 కోట్లు వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలియజేశారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఇసుక సమస్య ఎక్కువగా ఉందని, 7 ప్రాథమి ఆరోగ్య కేంద్రాల భవనాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని, వాటికి రావాల్సిన బిల్లులు మంజూరు చేయవలసిందిగా తెలిపారు. నియోజకవర్గంలో నూతనంగా 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించాలని, తలుపుల మండలం ఒకటి, బికొత్తపల్లి 2, గుండ్లవారిపల్లి 3 నిర్మించాలని తెలిపారు. యుఎల్‌బి, యుడిఎ శాంక్షన్ అయిన 4,798 గృహాలను మంజూరు చేయాలని, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువ ద్వారా గాండ్లపెంట నందు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 49 కోట్ల రూపాయలతో అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ జరిగిందన్నారు. త్వలరో జీవో వచ్చే విధంగా సంబంధిత అధికారలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్ హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్‌ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, డిఎంహెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా.ఎం.టి.నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్‌బాషా, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సివిల్ సప్లై అధికారి హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్‌శివారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, డిఎస్‌ఓ వంశీకృష్ణ, పబ్లిక్ హెల్త్ ఇఇ సతీష్ రెడ్డి, మున్సిపల్ ఎఇ మురళీ, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్ రెడ్డి, నియజోకవర్గ తహశీల్దార్లు, ఎంపిడిఓలూయా శాఖల డిఇలు, ఎఇలు, నియోజకవరగ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నాల్గవ ఏడాది వైఎస్ఆర్ సున్నావడ్డీ ప్రారంభం

## - ఆర్థిక సహాయాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా వడ్డీ రాయితీ మెగా చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగసభ నుండి నాల్గవ ఏడాది వైఎస్ఆర్ సున్నా వడ్డీపథకం కింద అర్హతగల 9.48 లక్షల స్వయం సహాయ సంఘాల్లోని 1,05,13,365 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకు చెల్లించిన 1,353.76కోట్లవడ్డీని తిరిగిచెల్లిస్తూ అదే అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లోకి బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎంఎల్‌సి శివరామిరెడ్డి, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఆర్డీసి రీజనల్ డైరెక్టర్ మంజుల, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమాదేవి, నగరపాలక సంఘం డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, డిఆర్‌డిఎ పిడినరసింహారెడ్డి, మెప్మాపిడి విజయలక్ష్మి, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులుపాల్గొన్నారు. జిల్లాలోవైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద అర్హతగల 42,186 స్వయం సహాయక సంఘాల్లోని 4,57,493 మంది అక్కచెల్లెమ్మలు బ్యాంకులకుచెల్లించిన 61,59,85,000 రూపాయల వడ్డీని తిరిగి చెల్లిస్తూ అదే అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాల్లోకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయ సంఘాల్లోని అక్కచెల్లెమ్మలకు 61.59 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, తదితరులు అందచేశారు. అనంతరం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద లబ్ది పొందిన పలువురు స్వయం సహాయక సంఘాల మహిళలు తమ అభిప్రాయాలను తెలియచేశారు.

**సిఎంకు కృతజ్ఞతలు :** వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం లబ్దిదారుల్లో భాగంగా రాప్తాడు మండలం తెలుగుతల్లి మహిళా సంఘం నాయకురాలు కామాక్షమ్మ సిఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

**ఎంతో సంతోషంగా ఉంది :** వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం లబ్దిదారులు రాజీవ్‌కాలనీకి చెందిన వెంకటేశ్వర మహిళా సంఘం సభ్యురాలు శారద వరుసగా నాల్గవ సంవత్సరం మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మహిళా సంఘాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# భవిష్యత్తు టిడిపిదే.. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం తద్యం

## - పాగురూరు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నేత పెరుమాళ్ళ స్వామిజీ.

చిన్నారిని ఆశీర్వదిస్తున్న స్వామిజీ, మహిళలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న స్వామిజీ

**పామిడి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

భవిష్యత్తు టిడిపిదే అని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం తద్యమని గుంతకల్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామిజీ జోష్యం చెప్పారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్న చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామిజీ శుక్రవారం రాత్రి మండల పరిదిలోని పొగురూరు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంతలా వ్యవహరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అందకారంగా మారిందని ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అన్నారు. నీచ రాజకీయాలకు పాల్పడుతూ అరాచక పాలనను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం నేర్పుతూనే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రాబోవు ఎన్నికల్లో ప్రజలకు టిడిపి ఇస్తున్న హామీలను వివరించేందుకు చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబునాయుడు అన్నివర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నారన్నారు. ఏడేళ్ళ క్రితం పిజేఆర్ ట్రస్టు ఆద్వర్యంలో మండలంలో లక్ష మొక్కల నాటడంలో బాగంగా వంకరాజుకాల్వ గ్రామంలో నాటిన మొక్కలు ఇప్పుడు చెట్లుగా మారటం సంతోషంగా ఉందని పెరుమాళ్ళ జీవానందరెడ్డి స్వామిజీ వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబును గెలిపించాలని అభ్యర్థిస్తున్న స్వామిజీ

# అధ్వాన్నస్థితిలో ఆర్‌అండ్‌బి బంగ్లా

## - పట్టించుకునే నాథుడెవరు..? - ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు

దీనావస్థలో వున్న ఆర్‌అండ్‌బి బంగ్లా ఇదే , పెచ్చులు ఊడిన దృశ్యం , ప్రైవేటు వాహనాలు నిలిపిన దృశ్యం

**హిందూపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలో అతి పెద్ద పట్టణం, పార్లమెంట్ కేంద్రమైన హిందూపురం ఆర్‌అండ్‌బి అతిథి గృహం అధ్వాన్నస్థితికి చేరుకుంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆర్‌అండ్‌బి ఆవరణం ఆక్రమణలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. నిధుల కొరతతో బంగ్లా శిథిలావస్థకు చేరుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దాదాపు 8, 9 ఏళ్లు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని చెప్పవచ్చు. 2014లో తొలిసారి ఎమ్మెల్యే బాలకృష్ణ గెలుపొంది ప్రస్తుతం రెండవ మారు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. 2014లో టిడిపి అధికారంలో వున్నప్పుడు బాలకృష్ణ సిఎం-2గా వ్యవహరించినప్పటికి ఈ బంగ్లాను పట్టించుకున్న పాపానపోలేదు. వైసిపి పాలనలో అదే పరిస్థితి నెలకొంది. వివిధ శాఖలకు చెందిన రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఇక్కడికి వచ్చినప్పుడు సమీక్షలు నిర్వహించడం, బసచేయడం ఎక్కడో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానిక అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవనం పలుచోట్ల పెచ్చులు ఊడిపోవడం, ఫ్లోరింగ్ కుంగి, ఏసిలు చెడిపోవడం, నీటి సరఫరా చేసే సంపు కూడా కొంతభాగం పడిపోవడం జరిగింది. కనీసం బెడ్లు, దిండ్లకు ఉపయోగించే కవర్లు కూడా పదేళ్లనాటివి కావడం దౌర్భాగ్యం, ఇంకోవైపు బంగ్లా ఆవరణ ప్రైవేటు వాహనాలకు పార్కింగ్ స్థలంగా మారింది. అంతేకాకుండా పేకాటరాయుళ్లు, మందుబాబులకు నిలయంగా మారిందన్న విమర్శలు వున్నాయి. రెండు విద్యుత్ కనెక్షన్లు వుండగా 13 లక్షల రూపాయల బకాయిలు వుండడంతో అనేకమార్లు కరెంట్ సరఫరా నిలిపివేశారు. నామమాత్రంగా అప్పుడప్పుడు కట్టడం, ఉన్నతాధికారులతో రెకమెండ్ చేసి సరఫరా పునరుద్ధరించుకోవడం జరుగుతోంది. త్వరలో సాధారణ ఎన్నికలు రానున్న క్రమంలో అయినా పాలకులు స్పందించి అవసరమైన నిధులు విడుదల చేయడం, సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకోవడం చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈ విషయంపై ఆర్‌అండ్‌బి స్థానిక ఇంజనీర్ మోహన్‌ను వివరణ కోరగా బంగ్లాలో మరమ్మతులు తదితర వాటి కోసం 14 లక్షల నిధులు అవసరం వుందని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని వెల్లడించారు.

పది లక్షల పెండింగ్ కరెంట్ బిల్లు

# ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డుమెంబర్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడండి

## -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తిరూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, ఇఓపిఆర్‌డి, వైద్యసిబ్బంది, ఎంపిడిఓలు, తహశీల్దార్లు తదితరులతో మాట్లాడుతూ, ఎన్నికలకు అన్ని విధంగా సిద్ధం చేయాలని, పంచాయతీ ఎన్నికల కోడ్‌ను ఖచ్చితంగా అమలు పరచాలని డిపిఓను ఆదేశించారు. ఆగస్టు 19వ తేదిన పోలింగ్ ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల బ్యాలెట్‌బాక్సులు, బ్యాలెట్‌పేపర్లు సిద్ధం చేసుకోవాలని, అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలుసూచనలు సలహాలు చేశారు. అలాగే ఫ్యామిలీ డాక్టర్ ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, బాలబాలికల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మాతృశిశు మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఎంపిడిఓలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నెలకు 50 ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. అనుమతులు లేని లేఔట్లను తొలగించాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర ఎగువ కాలువకు గండి - నీరు వృథా

హెచ్‌ఎల్‌సి కాల్వకు పడిన గండిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**బొమ్మనహాళ్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు వద్ద తుంగభద్ర ఎగువ కాల్వకు శుక్రవారం అర్ధరాత్రి దాటక గండి పడింది. ఆంధ్ర సరిహద్దులోని హెచ్‌ఎల్‌సి ప్రధాన కాల్వ 113వ కి.మీ.బాయిల వంక వద్ద కుడి వైపున గండి పడటంతో హెచ్‌ఎల్‌సి నుంచి తుంగభద్ర జలాలు బయటకు వృథాగా వెళ్లిపోతున్నాయి. ఇంత ప్రమాదం జరిగిన హెచ్‌ఎల్‌సి అధికారులకు స్థానిక ప్రజలు, రైతులు ఇచ్చిన సమాచారం మేరకు యుద్ధ ప్రాతిపదికన లస్కర్లతోపాటు జెసిబితో గండి పూడ్చే ప్రయత్నం హెచ్‌ఎల్‌సి అధికారులు చేస్తున్నారు. కణేకల్ హెచ్‌ఎల్‌సి సబ్ డివిజన్ డిఈ మద్దిలేటి, జేఈలు గోపాల్‌నాయక్, అల్తాప్ హెచ్‌ఎల్‌సి గండి పడిన ప్రాంతాన్ని సందర్శించి సరిహద్దులో 1800 క్యూసెక్కుల నుంచి 1400 కు తగ్గించి, పనులను ముమ్మరంచేశారు. హెచ్‌ఎల్‌సి గండిపడిన ప్రాంతాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని డిఈ మద్దిలేటి అన్నారు. హెచ్‌ఎల్‌సి కాలువ 158వ కిలోమీటర్ లింక్ ఛానల్ వరకు రూ.600 కోట్లతో ఆధునీకరణ పనుల కోసం రి ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోవడంతో ఆధునీకరణపనులు అభయంతరం ఆగిపోయాయి. తుంగభద్ర జలాశయం నుంచి హెచ్‌ఎల్‌సికి నీరు విడుదల కాకముందే హెచ్‌ఎల్‌సి కాలువ దుస్థితిపై ఆరోపణలు వచ్చిన కానీ ప్రభుత్వం నుంచి అధికారులనుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో హెచ్‌ఎల్‌సి కాలువగట్లు, యాటీలు, కల్వర్టులు బలహీనమయ్యాయి. గతంలో హెచ్‌ఎల్‌సికి 400 కోట్లతో చేపట్టిన ఆధునీకరణ పనులు పూర్తి కాకపోవడంతోకాలువ గట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. హెచ్‌ఎల్‌సి కాలువకు గండి పడటంతో ఆయకట్టు రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువ తాత్కాలిక మరమ్మత్తులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దులో హెచ్‌ఎల్‌సికి 2500 క్యూసెక్కులు నీరు తీసుకునే కెపాసిటీ ఉన్నప్పటికీ కాలువ గట్ల బలహీనత వల్ల 1800 క్యూసెక్కులకే గండి పడే పరిస్థితి దాపురించింది. తీవ్ర వర్షాభావ పరిస్థితులవల్ల కాలువ గట్లకు ఎలుకలు రంధ్రాలు చేయడంతో హెచ్‌ఎల్‌సికి గండి పడుతోంది. నీరు రాకముందే కాలువ గట్లకు మంమ్మత్తులు చేసి ఉంటే ఇలాంటి గండ్ల పరిస్థితి ఎదురయ్యేది కాదని రైతులు అన్నారు. యుద్ధ ప్రాతిపదికన గండ్లను పూడ్చి ఆయకట్టుకు నీరు విడుదల చేయాలని కోరారు.

02ATP27_02ATP27.qxd 11-08-2023 PM 11:05 Page 1



## సున్నా వడ్డీ మహిళలకు వరం

ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న దీపికా, కమీషనర్

**హిందూపురం టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు వరమని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం నగదు జమ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సున్నా వడ్డీ నగదు జమ కార్య క్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ వరుసగా నాల్గవ ఏడాది 2237 సంఘాలకు 3.85 కోట్లు మంజూరైందని హిందూపురం మున్సిపల్ పరిధిలో మొత్తం నాలుగు సంవత్సరాలకు కలిపి 12.49 కోట్ల రూపాయలను సున్నా వడ్డీ కింద జమ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు, మున్సిపల్‌కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## కొటిపిలో గడపగడపకు

గడపగడపలో దీపికావేణు

**హిందూపురం టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** హిందూపురం రూరల్ కొటిపి పంచాయతీ కొటిపి, వీరంపల్లి, ఇస్లాంపురంలో శుక్రవారం హిందూపురం వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆమె ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కుల, మత, ప్రాంత రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్ యక్రమంలో వైకాపా నాయకురాలు మధుమతి, వైకాపా రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంతరెడ్డి, ఎంపిపి రత్నమ్మ, సర్పంచు సరస్వతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

అరెస్ట్ చూపుతున్న పోలీసులు

**హిందూపురం టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** హిందూపురం రైల్వే స్టేషన్‌లో అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న 10 కిలోల గంజాయిని గురువారం పట్టుకున్నట్లు శుక్రవారం రైల్వే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే పోలీసులు మాట్లాడుతూ బెంగుళూరుకు చెందిన వరుణ్‌కుమార్ కొయంబత్తూరు కుర్లా ఎక్స్‌ప్రెస్‌లో కర్ణాటకకు గంజాయి తరలిస్తున్నాడు. హిందూపురం సమీపంలో తనిఖీలు నిర్వహిస్తారన్న అనుమానంతో నిందితుడు హిందూపురం రైల్వేస్టేషన్‌లో దిగి మరో రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా గంజాయి తరలిస్తున్నట్లు రైల్వే పోలీసులకు సమాచారం అందింది. దీంతో తనిఖీలు చేసి వరుణ్‌కుమార్ వద్ద నుండి దాదాపు 40 వేల రూపాయల విలులైన 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**లేపాక్షి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** సిరివరం సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం 33 కెవి లైన్ మరమ్మతుల కారణంగా సిరివరం, గోపిదేవరపల్లి, మానేపల్లి, గౌరిగానపల్లి, ఎం.వెంకటాపురం, తిరుమల దేవరపల్లి, కోడిపల్లి, విభూతిపల్లి, నాగేపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని శుక్రవారం ఎఇ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## మెంబర్ షిప్ కాంపెయిన్

క్యాంపెయిన్ నిర్వహిస్తున్న దృశ్యం

**శెట్టూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండల ఉపాధ్యాయ సంఘం వారు నిర్వహించిన మెంబర్ షిప్ కాంపెయిన్‌లో భాగంగా తొలిరోజు సుమారు 110దాకా చేయడంజరిగింది. ప్రతిపాఠశాలలోని ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటికి తగు పరిష్కారాలను కూడా చేశారు. బదిలీల్లో కొత్త పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు 2 నెలల గడిచినా ఇప్పటి వరకు జీతాలు చెల్లించలేదని వాటిని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి ఆశనిపాతంగా తయారైన జీవో నెంబర్ 117ను ఉపసంహరించుకోవాలని అధ్యక్షులు కె.విజయ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి డి.మురళీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రత్యక్ష ఆహ్వానితులు టి.కృష్ణ, సీనియర్ ఉపాధ్యక్షులు బి.ఈరన్న, బషీర్, అగ్రహారం శ్రీనివాసులు, మల్లికార్జున, శివప్ప, చంద్ర మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం మహాశక్తి

గుమ్మగట్ట.ఆగస్టు 11,ప్రభాతవార్త:

మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల పరిధిలోని గలగల గ్రామంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వచ్చిన వెంటనే చంద్రబాబు మహిళల అభ్యున్నతి కోసం మహాశక్తి ద్వారా తల్లికి వందనం కింద ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఏటా 15 వేలు,ఆగబిడ్డ విధి కింద నెలకు 1500,ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిరిమల్లప్ప,పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు,మాజీ కౌన్సిలర్లు ప్రశాంతి,జ్యోతి,బండి భారతి,ఉమా,సుమలత,యాల్పుల సుశీల,వెంకటేసులు,బి.ఆర్ గోపాల్,భజంత్రి కృష్ణ,ప్రహ్లాద,గలగల టీడీపీ నాయకులు రాజు,ఆశోక్,లోకేష్,బంజి ఒబా,టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాగి పంట సాగును అభివృద్ధి పరచాలి

-రాగి కనీస మద్దతు ధర రూ.3846

మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు

**లేపాక్షి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండలంలోని బోరుబావులు వున్న రైతులు రాగి పంట సాగును అభివృద్ధి పరచాల్సిన అవసరం ఎంతైనా వుందని వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ప్రభాకర్, ఎడిఎ అల్తాఫ్ అలీఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షి వ్యవసాయ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హిందూపురం వ్యవసాయ సంచాలకులు జిఎం అల్తాఫ్‌అలీఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ 2023 సంవత్సరం ఈ క్రాప్ బుకింగ్ మొదలైందని కావునా పకడ్బంధీగా నమోదు చేయాలని ముఖ్యంగా రాగి పంటకు కనీస మద్దతు ధర 3846 రూపాయలు వుందని మండలంలో రైతులు రాగిపంట సాగుచేయాలని రాగివిత్తనంకూడా సబ్సిడీరూపంలో ఆర్‌బికెల్లో అందుబాటులో వుందన్నారు. ముఖ్యంగా కిసాన్ డ్రోన్స్ హిందూపురం డివిజన్‌లో ప్రతి మండలానికి మూడు చొప్పున టార్గెట్ ఇవ్వడం జరిగిందని లేపాక్షి మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు జి.ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్‌బికె సిబ్బంది రైతులకు ఎల్లవేళలా అందుబాటులో వుండాలని అలాగే వ్యవసాయ శాఖలోని పథకాలన్నీ రైతులకు తెలియచేయాలని ఆర్‌బికె స్థాయిలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పశుసంవర్ధకశాఖ అధికారి కిషోర్, విద్యుత్‌శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎఇ ఇరిగేషన్ నాగరత్న, పట్టు పరిశ్రమశాఖ అధికారి శంకర్‌నాయక్‌లు వారి వారి శాఖల్లో అమలవుతున్న పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీలత, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులు, విస్తరణ అధికారులు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

రాగి విత్తనాల కిట్లను అందచేస్తున్న దృశ్యం

## 4వ విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కార్యక్రమం

కార్యక్రమాన్ని ప్రారంభించడం వీక్షిస్తున్న సంఘం మహిళలు

**బెలుగుప్ప, ఆగస్టు 11 ప్రభాత వార్త :** మండల కేంద్రంలో 4వ విడత వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం పై రైతు భరోసా కేంద్రాల్లో పెద్ద ఎత్తున మహిళా సంఘ సభ్యులు పాల్గొని ఈ గ్రామానికి చెందిన మహిళ సంఘాలు 908 చెందిన 9376 మంది మహిళలకు నాల్గవ విడత సున్నా వడ్డీ 1,23,64,218 రూపాయలు మంజూరయ్యాయని ఏపిఎం ఆంజినేయులు తెలిపారు. ఎండిఓ రామచంద్ర పాల్గొని, శుక్రవారం అమలాపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించడం వీక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పరిశీలన

ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న తశీల్దారు

**బెలుగుప్ప, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున మండల తహశీల్దారు ఓబులేసు ఆధ్వర్యంలో ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ గ్రామంలో 40 మంది ఓటర్లు జాబితా పరిశీలనలో 14 మంది మృతి చెందారని, మిగతా వారు వలసలు వెళ్లారని అధికారికి గ్రామానికి చెందిన బిఎల్ఓలు తెలియజేశారు. ఈ ఓటర్లలో ఎలాంటి అవకతవకలు లేవని విఆర్ఓ వెన్నెల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయండి

మసీదులో మాట్లాడుతున్న ఇనయతుల్లా

**హిందూపురం టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో హిందూపురం నుండి మళ్లీ పోటీ చేయాలని పలు వురు ముస్లింలు ఎంహెచ్ ఇనయతుల్లాను కోరారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ముస్లింలు అహమ్మద్‌నగర్‌లోని మసీదుకు రాగా వారితో ఇనయతుల్లా సమావేశమయ్యారు. మైనార్టీల ప్రయోజనాలు కాపాడడం, ఐక్యత నిరూపించుకునేందుకు మీరు ఎన్నికల్లో పోటీ చేస్తే గెలిపించుకుంటామని వారు ఆయనను కోరగా ఏ పార్టీ నుండి అయినా పోటీ చేస్తానని ఆయన సమాధానం చెప్పారు.

## మహిళలకు చేయుతనివ్వడమే సున్నా వడ్డీ కేటాయింపు.

టీవీ ద్వారా విక్షిస్తున్న మహిళలు

**అమరావురం, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన సున్నా వడ్డి కేటాయింపు మహిళలకు ఆర్థికంగా చేయుతనివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని వెలుగు ఏపిఎం తిప్పన్న పిలుపునిచ్చారు.మహిళా సంఘాల సభ్యులు సమావేశంమై ముఖ్య మంత్రి ప్రారంభించిన సున్నా వడ్డి పథకం కార్యక్రమాన్ని టీవీ ద్వారా విక్షించారు.ఈ కార్యక్రమం నందు వెలుగు సీసీ సన్నప్ప పాల్గొన్నారు.ఏపిఏం తిప్పన్న మాట్లాడుతూ మండలంలో 1242 సంఘాలకు గాను 14320 మంది మహిళలు సంఘాలలో ఉన్నట్లు వీరికి బ్యాంక్ ద్వారా రుణసౌకర్యన్ని కల్పించి ఆర్థికంగా అభివృద్ధికి చేయుత నిచ్చినట్లు ఆయన వివరించారు.ప్రభుత్వం సున్నా వడ్డి ద్వారా మండలంలోని మహిళలకు కోటి అరవై ఒక్క లక్షల నభైవేల రూపాయలను సేన్నా వడ్డి కింద సంఘాల ఖాతాలోకి జమచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు,మహిళలు వారు తీసుకొన్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే ప్రభుత్వం నుండి లబ్దిచేకురుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు నాగరాజు,భాస్కర్,వీరేష్,అకౌంటెట్ వరలక్ష్మి,మండల సమైక్య అధ్యక్షురాలు లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించింది

- సీపీఎం నాయకులు

విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ నాయకులు

**బొమ్మనహాళ్, ఆగస్టు 11 ప్రభాతవార్త** వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి రామ్‌భూపాల్ అన్నారు. శుక్రవారం తుంగభద్ర ఎగువ కాలువకు 113 కిలోమీటర్ల వద్ద గండి పడిందన ప్రాంతాన్ని పార్టీ నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన ఉద్దేహాల్‌లోని విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ఎల్‌సి కాలువ ఆధునీకరణ పనులు పూర్తి చేయని కారణంగా, మన వాటా నీటిని కూడానేడు సక్రమంగా వినియోగించుకోలేని దుస్థితిలో ఉన్నామని అన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయినప్పటికీ ఆదునీకరణ పనులు మాటెత్తడం లేదని విమర్శించారు. జిల్లాలో గతేడాది కన్నా ఈ ఏడాది ఖరీఫ్ సాగు ఎందుకు తగ్గిందో అందచనా వేయలేదని చెప్పారు. ఆధునీకరణపనులు చేపట్టే 14 సంవత్సరాలైనా పూర్తి కాకపోవడం శోచనీయమని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం 105 కిలోమీటర్ల వరకు ఒక్క ఏడాదిలోనే హెచ్ఎల్‌సి పనులను పూర్తి చేసిందని గుర్తు చేశ్శారు. సిబ్బంది కూడా అంతంత మాత్రమే ఉన్నారని కాంట్రాక్టు లస్కర్లకు ఏడాదికి ఒక సారి జీతాలు ఇస్తే వాళ్లు ఎలా పని చేయాలన్నారు. హెచ్ఎల్‌సి పనితీరుపై ఈ నెల 14న సోమవారం కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మల్లికార్జున, మధు, తిమ్మరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగిశివ, తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ మహోత్సం కింద నా భూమి నా దేశం కార్యక్రమం

జెండా ఆవిష్కరణ దృశ్యం

**అమరావురం,ఆగస్టు 11,ప్రభాతవార్త:** మండల పరిధిలో అలదపల్లి,బసవనపల్లి గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగునంగా నా భూమి నా దేశం కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,అలదపల్లి సర్పంచ్ గిరిజమ్మ ఈరన్న,ఎంపిటిసి కెంచప్ప,గ్రామ కార్యదర్శి ఈరన్న ఆధ్వర్యంలో అలదపల్లి గ్రామం నందు నా భూమి నా దేశం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యందు దేశానికి సేవ సేచిన యుద్ధవీరుల స్మరించడం,శిలాపలకాల ఆవిస్కరణ,జాతీయ నాయకులను స్మరించడంతో పాటు 75వ స్వాతంత్ర దినోత్సవం పూర్తిచేసుకోన్న సంబర్భంగా 75 మొక్కలు నాటడం పంచమ సూత్రాలతో విద్యార్థులతో పాటు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా నాయకులు,సచివాలయ సిబ్బంది,విద్యార్థు సమక్షంలో జాతీయగీత ఆలాపన,జండా వందనం కార్యక్రమాన్ని విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం నందు ఉపాధిహామి టెక్నికల్ అసిసెంట్‌లు తిరుమల గౌడ్,హనుమంతరాయప్ప పాల్గొన్నారు.బసవనపల్లి యందు స్థానికి సర్పంచ్ నరసింహమూర్తి సమక్షంలో నా భూమి నా దేశం కార్యక్రమం జరిగింది.

## 5 నామినేషన్లకు ఆమోదం

స్క్రూటినీ నిర్వహిస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండలంలోని చలి వెందుల పంచాయతీ సర ్పంచు ఉప ఎన్నిక నామినేషన్ల పరిశీలన ప్రక్రియ స్థానిక ఎంపిడిఓ కార్యాల యంలో నిర్వహించా రు. వైసిపి తరుపున ఉపేంద్రరెడ్డి, దమ్మీ అభ్యర్థిగా అతని తండ్రి లక్ష్మినారా యణరెడ్డి, టిడిపి మద్దతుదారునికి రవీంద్రారెడ్డి, దమ్మీ అభ్యర్థిగా చిన్నారెడ్డి, వైసిపి రెబల్‌గా మహేంద్రరెడ్డిలు నామినేషన్లు వేసిన విషయం విదితమే. వారి నామినేషన్లు సక్రమంగా వున్నాయని ఎన్నికల అధికారి కిష్టప్ప తెలిపారు. సోమవారం ఉపసంహరణ వుంటుంది.

## ఉద్రిక్తపరిస్థితుల మధ్య విస్తరణపనులు ప్రారంభం

రోడ్డు విస్తరణ జరుగుతున్న దృశ్యం

**తాడిమర్రి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తాడిమర్రిలోని మెయిన్ బజారులో రోడ్డు విస్తరణ పనులు శుక్రవా రం ప్రారంభమయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా 30:30 అడుగలు మేరకు ఉన్న గృహాలను ఆర్‌అండ్ బి అధికారులు తొలగిం చారు. దీంతో బాధితులు మూడు రోజులు గడువిచ్చి రెండు రోజులకే విస్తరణ పనులు చేపట్టడం సమంజసం కాదని వాదోప వాదాలు జరిగాయి. అయినప్పటికీ రోడ్డు ఇరువైపులా ఉన్న అడుగులను బాల్కానీలను, మరీ ముందుకున్న గృహాలను తొలగించడం జరిగింది. ధర్మవరం నుంచి స్పెషల్ పార్టీ పోలీసులు దాదాపు 50 మంది ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. పరిహారంచెల్లించాలని బాధితులు అధికారులను మొరపెట్టుకున్నా తాడిమర్రి మెయిన్ బజారు గ్రామ కంఠం పరిధిలో ఉండటం వల్ల పరిహారం ఇవ్వడం కుదరదని చెప్పారు.

**తాడిమర్రి చేరుకున్న పరిటాల శ్రీరామ్ :** తాడిమర్రి విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ టీడీపీ నాయకులతో కలిసి మెయిన్ బజార్‌ను పరిశీలించారు. పోలీసులతోనూ, ఆర్‌అండ్‌బి అధికారులతో ఆయన వాదించారు. కనీసం మూడు రోజులు గడువు ఇవ్వకుండా రెండోరోజునే తొలగించడం సరికాదన్నారు. బాధితులందరికీ పరిహారం వచ్చేలా చూడాలని ఆయన కోరారు. తాను కూడా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా చూస్తానని, నష్టపోయిన బాధితులకు భరోసా కల్పించారు.

## వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూసంరక్షణపై అవగాహన

బ్రహ్మసముద్రం, ఆగస్టు 11 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు బాలకిషన్

మండల పరిధిలోని పిల్లల పల్లి గ్రామంలో తహశీల్దారు బాలకిషన్ ఆధ్వర్యంలో జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష (రీ సర్వే)అను కార్యక్రమంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈక ఆర్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, తహశీల్దారు బాలకిషన్, యంపిడిఓ దాస నాయక్, వైస్ ఎంపిపి వెంకటేష్‌నాయక్, సర్పంచు గోవిందప్పలు హాజరయ్యారురీ సందర్భంగా రైతులనుద్దేశించి తహశీల్దారు బాలకిషన్ ప్రసంగిస్తూ ప్రభుత్వం శాశ్వత భూ హక్కు, భూరక్ష అను కార్యక్రమం చేపట్టి రైతుల భూ ములను రీ సర్వే చేయించి మీ పొలాలకు శాశ్వతంగాద సర్వే చేయించి హద్దులు చూపి రాళ్లు పాతడం జరుగుతోందని, కావున మీరు అధికారులతో సహకరించి మీ యొక్క సమస్యలు తీర్చుకుని శాశ్వత హక్కు పొందాలనికోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బాలకిషన్, ఎంపిడిఓ దాసానాయక్, ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్ నాయక్, సర్పంచు గోవిందప్ప, ఆర్ఐ నాగిరెడ్డి, మాజీ డీలర్ హనుమంతరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## స్థలం వివాదంలో రెండు వర్గాల ఘర్షణ

ఘర్షణలో గాయపడిన వృద్ధులు

**గోరంట్ల,ఆగస్టు 11, ప్రభాతవార్త:** మండలంలో పంచాయతీ కేంద్రం వెంకట రమనపల్లి గ్రామంలో రెండు సెంట్ల స్థలం కోసం వైకాపా మద్దతు దారుడు చౌరెడ్డతో పాటు పది మంది కలసి స్థల వివాధలం శుక్రవారం టీడీపీ మద్దతు దారులు రామ చంద్రా,సోమశేఖర, ఆది మూర్తి, చిన్నగంగులప్ప, భాగ్యరాజు, రత్నమ్మ, లక్ష్మిదేవమ్మలపై కోడవలి క్రికెట్ వంపులతో దాడి చేసి చితకబాదారు ఇందుకు సంబందించి ఎసఖై సుబ్బరాయుడు తెలిపిన మెరకు వివరాల్లోకి వెళ్లితే గ్రామంలో నేసే శివప్ప సతీమని నేసే గంగరత్నమ్మకు 2007లో 326/2 ఏ పోలంలో గ్రామం సమీపంలోనే రెండు సెంట్ల వంద గజాల ఇంటి స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టా మంజూరు చేశారు.ఈ స్థలంలో ఆదే గ్రామానికి చెందిన రాయచంద్రా కుటుంబీకులు ఏరువుల దిబ్బలు వేసుకుంటున్నారు.దీన్ని ఖాలి చేయాలని నేసే శివప్పలు పలు మార్లు రామచంద్ర కుటుంబీకులకు చెప్పిన పలితం లేకుండా పోయింది. దీంతో ఈ రెండు సెంట్ల స్థలాన్ని ఆదే గ్రామానికి చెందిన చౌరెడ్డికి విక్రయించారు.అనంతరం చౌరెడ్డి జూలై 28న ఆరెండు సెంట్ల స్థలంలో ఉన్న ఉరువుల దిబ్బలను తోలగించి గునాదులు వేయడానికి ప్రయత్నించారు. దీంతో ఆదే రోజు రామచంద్రప్పతో పాటు కుమారులు సోమశేఖర్,వెంకట రమణ,చలపతి,రంగప్ప,ఈశ్వరప్పల కుటుంబీకులు కలసి చౌరెడ్డిని చెప్పుతో కోట్టి చితక బాధారు.ఈ నేపత్యంలో చౌరెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు వీరిపై పోలీసులు ఏసు నమోదు చేశారు.అయితే రామచంద్రప్ప కుటుంబీకులైన లక్ష్మిదేవి సైతం తమను కోట్టారు అంటూ స్టేస్‌లో పిర్యాదు చేశారు,ఏలాంటి గాయాలు లేకపోవడంతో కేసు నమోదు చేయడానికి పోలీసులు తారస్కరించారు.అయితే వీరు కోర్టును ఆశ్రయించడంతో అమేరకు పోలీసులు ఈ నెల 4వ చౌరెడ్డికి,హనుమంతరెడ్డి,సునందమ్మ,గంగిరెడ్డి,అనిల్ కుమార్‌లపై కేసు నమోదు యేసి దర్యాప్తు కోనసాగిస్తున్నారు.ఇది ఇలా ఉండగా తనను చేప్పుతో కోట్టారని కసి పెంచుకున్న చౌరెడ్డి ఇతర ప్రాంతాలలో ఉన్న తన సమీప బందువులను వెంకటరమనపల్లి గ్రామానికి పిలుపించుకోని కోడవలి,క్రికెట్ స్టంప్‌లతో శుక్రవారం రామచంద్రా,సోమశేఖర్ తదితరులపై దాడి చేసి విచేక్షణ రహితంగా చితక బాది గాయపరిచారు.బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసు ఓని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు. గోరంట్ల ప్రభుత్వ అసుపత్రిలో ప్రధమిక చికిత్స అనంతరం మేరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.కాగా బాధిత కుటుంబీకులకు స్థానిక పోలీసు స్టేషన్ ఎదుట ఆర గంట పాటు ఆందోళన చేశారు.ఈ సదర్భంగా భాదిత కుటుంబీకులకు పోలీసులపై దూషనకు దిగారు.మీరు న్యాయం చేయరంటూ పోలీసులను ఉద్దేశించి తీవ్ర స్థాయిలో గోడవ చేశారు.దాడి యేసిన వారు లోపల ఉన్నారని తెలుసుకున్న బాధిత కుటుంబీకులకు మహిల ఓ సంధ్బంలో స్టేషన్‌లోకి చోచ్చుకోని పోవడానికి ప్రత్నించారు.అయితే పోలీసులు సంవయనంతో వారిని నిలవరించారు. కోద్దిసేపు గందరగోళ పరిస్తితిలు నెలకోన్నయి.ఇంతలోనే ఏస్ఐ సుబ్బరాయుడు ఆందోళన కారులకు నచ్చజేప్పి శాంతింప చేశారు.

## జూదం కేంద్రంపై పోలీసుల మెరుపుదాడి

- షేకాట రాయుళ్లు అరెస్టు

**గుడిబండ, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పూజారిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న జూదరులపై సెబ్ ఇన్స్‌పెక్టర్ మునిప్రతాప్‌వారి సిబ్బందతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మడకశిర సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్‌బాబు మీడియాతో మాట్లాడుతూ.. మండల పరిధిలోని పూజారిపల్లి గ్రామ శివారులో జూదం ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో మా సబ్ ఇన్స్‌పెక్టర్ మునిప్రతాప్‌వారి సిబ్బందితో కలిసి జూదరులపై దాడులు నిర్వహించి 12 మంది వ్యక్తులను అదుపులోకి తసీఉకుని వారి వద్ద నుంచి 2,61,150 రూపాయలు, 5 ద్విచక్ర వాహనాలు, 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని ఈ సందర్భంగా గుడిబండ పోలీసులకు అభినంది స్తున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్స్ లోకేష్ నాయక్, హరినాథ్, రఫి, చంద్రశేఖర్, జగన్నాథ్, తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యదర్శి అవినీతి ప్రశ్నించినందుకే వేధింపులు

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఆగస్టు 11, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ సబ్ మార్కెట్ యార్డు అయిన కొత్తచెరువులో అడ్మినిస్ట్రేటివ్‌గా పనిచేస్తున్న కార్యదర్శి రంగనాథ్ ద

03ATP11_03ATP11.qxd 11-08-2023 PM 11:31 Page 1



# ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ముందుకెళ్ళండి
## - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, ఆగస్టు 11 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతోందని అధికారులంతా సమన్వయంతో ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని ఎంపీ పీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజల ధరికి చేరుస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకో వాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల పరిదిలో జరుగుతున్న జరుగబోయే అభివృద్ధి కార్యక్ర మాలను వివరించగా పలు అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు.

మాట్లాడుతున్న ఎంపీపీ మురళీమోహన్‌రెడ్డి.

ఈసమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీలు నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏపిసిపిడిసిఎల్ ఈఓ మధుసూ దన్, ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కు మార్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి
## నా భూమి..నా దేశం హెరిటేజ్ వాక్‌లో వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, సర్పంచ్ గంగాధర్‌రెడ్డి

అనంతపురం రూరల్,ఆగస్టు10ప్రభాతవార్త:

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్ఫూర్తిగా తీసుకుని వారి త్యాగాలను స్మరించుకుంటూ మహానీయుల బాటలో నడవాలని వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, సర్పంచ్ గంగాధర్‌రెడ్డి తెలిపారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి నా దేశం పేరిట శుక్రవారం అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామ పంచాయితీలో అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, సర్పంచ్ గంగాధర్‌రెడ్డి హాజరైయ్యారు.ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఏర్పాటు చేసిన సభలో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమం ఈ కార్యక్రమాలు 6 రోజులు పాటు నిర్వహించి 15న స్వాతంత్ర్య దినోత్సవంను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యో ద్యమంలో ఎందరో వీరులు తమ ప్రాణాలన్పించారన్నారు.ఆ మహనీయుల త్యాగాల ఫలితంగా ఈ రోజు మనమంతా స్వేచ్ఛా వాయువును పీలుస్తున్నా మన్నారు.దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరులను స్మరించు కోవడం మన కర్తవ్యం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. అనంతరం స్కూల్ ఆవరణలో మహిళా స్వాతం త్ర్య సమరయోధురాలు సయ్యద్ ముల్లా రాబీయాబీ శిలాఫకమును ఆవిష్కరించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శి మల్లి కార్జున రెడ్డి, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ,గ్రామ ప్రజలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థు లు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

# మహానీయుల బాటలో నడవాలి
## - నా భూమి..నా దేశం హెరిటేజ్ వాక్‌లో సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు.

అనంతపురం రూరల్,ఆగస్టు 11 ప్రభాతవార్త:

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ మహానీయుల బాటలో నడవాలని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు తెలిపారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగం గా నా భూమి నా దేశం పేరిట శుక్రవారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయితీలో అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు హాజరైయ్యారు. ముందుగా ఏర్పాటు చేసిన సభలో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమం ఈ నెల 14 వరకు కార్యక్రమాలు నిర్వహించి 15న స్వాతంత్ర్య దినోత్సవంను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్వాతం త్ర్యోద్యమంలో ఎందరో వీరులు తమ ప్రాణాల న్పించారన్నారు.ఆ మహనీ యుల త్యాగాల ఫలి తంగా ఈ రోజు మనమంతా స్వేచ్ఛావాయువును పీలుస్తున్నామన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకోవడం మన కర్తవ్యం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాల న్నారు.అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్, పంచాయితీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది .వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం.

మొక్కలు నాటుతున్న సర్పంచ్ ,అధికారులు.

## ఓటర్ జాబితా పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి
## - గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర

పామిడి, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఓటర్ జాబితా పరిశీలినను పకడ్బందీగా చేపట్టాలని గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర బిఎల్‌ఓలను ఆదేశించారు. ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపు పరి శీలనలో బాగంగా శుక్రవారం పామిడి, రామగిరి, రామగిరి ఎగు వతండా, కట్టకిందపల్లి, దిబ్బ సానిపల్లి, ఎద్దులపల్లి ప్రాంతాల్లో పర్యటించిన గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు బిఎల్‌ఓల సమా వేశాన్ని నిర్వహించారు. బిఎల్‌ఓలు, ఎన్నికల సూపర్‌వైజర్లు ఇంటింటికి వెళ్ళి ఎంత మంది ఓటర్లు ఉన్నారు.. జాబితాలో వారి పేర్లు ఉన్నాయా.. అంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూనే వారి వివరాల సేకరణ కార్యక్రమాన్ని ఈనెల 13వ తేదిలోపు పకడ్బందీగా చేపట్టాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఆర్ఐ క్రాంతి కుమార్, విఆర్‌ఓలు, ఎన్నికల సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఎద్దులపల్లి రైల్వేగేటు సమీపంలో ఓటర్‌తో మాట్లాడుతున్న ఆర్డీఓ రవీంద్ర.

## ఈకెవైసి వందశాతం పూర్తి చేయండి
## - బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం డిబిటి (డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) ద్వా రా అమలు చేస్తున్న కాపు నేస్తం, జగనన్న చేదోడి, ఇబిసి నేస్తం, వాహన మిత్ర విద్యా దీవెన, వసతి దీవెన అమ్మఒడి, విదేశీ విద్య, నేతన్న నేస్తం తదితర పథకాలకు సంభ ందించి ఈకెవైసి సమస్య వల్ల కొంతమంది లబ్దిదారుల వ్యక్తిగత ఖాతాల్లో నిధులు జమకావడం లేదని, కావు వంద శాతం ఈకెవైసి పూర్తి చేయుటకు అన్ని కార్పోరేషన్లు కలసి పని చేయాలని బిసి కార్పోరేషన్ ఈడి డి.సుబ్రహ్మ ణ్యం ఆదేశించారు. శుక్రవారం ఈడి తన ఛాంబర్‌లో అన్ని కార్పోరేషన్ల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనార్టీ కార్పోరేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈడి సుబ్రహ్మణ్యం

## 15 నుంచి గ్రామ పంచాయితీల్లో నగదు రహిత లావాదీవీలు ప్రారంభం - పంచాయితీరాజ్‌శాఖ కమిషనర్ సూర్యకుమారి

అనంతపురం రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని అన్నీ గ్రామ పంచాయితీలో ఆగస్టు 15 నుంచి నగదు రహిత చెల్లింపులు జరుగుతాయని పంచాయితీరాజ్ శాఖ కమిషనర్ సూర్యకుమారి పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం కక్కల పల్లి గ్రామ పంచాయితీలో శుక్ర వారం జిల్లా అధికారులతో కలసి ఆమె పర్యటించి ఈ నెల 15 నుంచి గ్రామ పంచాయితీలో జరిగే నగదు రహిత లావాదీవీల యుపిఐ, డిజిటల్ ఆధారిత చెల్లింపులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఈఓ భాస్కర్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రావు, అధికారులు సుమన జయంతి,ఓబుళమ్మ,వై.పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, అంజినేయులు, సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య,ఉప సర్పంచ్ బండి రమేష్, నాయకులు శ్రీనివాసులు,బయ్యప్ప,పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి, బ్యాంక్ ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదీవీలను ప్రారంభి స్తున్న పంచాయితీరాజ్‌శాఖ కమిషనర్ సూర్యకుమారి

## డిఈఓ ఆఫీసులో ముగిసిన ఆడిట్
## - సంతృప్తి వ్యక్తం చేసిన ఆడిట్ బృందం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో గత సోమవారం నుంచి జరుగుతున్న ఇంటర్నల్ ఆడిట్ శుక్రవారం ముగిసింది. రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో ఆడిట్ విభాగం ఏఓ రామశేషకుమార్, సీఏఓ బాల వీరయ్య గత ఐదు రోజులుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అన్ని విభాగాలలోని ఫైనాన్స్‌కు సంబంధించి ఇంటర్నల్ ఆడిట్ చేయడం జరిగింది. శుక్రవారం సిఈఓ వెంకట సుబ్బమ్మ జిల్లాకు రావడంతో, డిఈఓ ఎం.సాయిరామ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. సీఈఓ ఫైనాన్స్‌కు సంబంధి ంచిన అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఏసి గోవిందనాయక్, ఏడిలు నాగరాజు, కృష్ణయ్య, పర్యవేక్షకులు శ్రీనాథ్, ఆదినారాయణ, సరళకుమారి, డిసిఈబి సెక్రెటరీ పురుషోత్తం బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాదారణ సర్వసభ్య సమావేశం

బుక్కరాయసముద్రం, ఆగష్టు 11 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాల యంలో శుక్రవారం ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన సాదారణ సర్వస భ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ సమావేశానికి హాజరైన అధికారులు తమ శాఖల యొక్క పనితీరును వివరించారు.ఈ కార్యక్ర మానికి ఎంపీపీ సునీత తోపాటు వైస్ ఎంపీపీ రాంగోపాల్,తహశీల్దార్ రమాదేవి,ఎంపిడిఓ విజయ భాస్కర్, సింగిల్ విండో అధ్యక్షులు గువ్వల పెద్దవెంకటరెడ్డి, యుఓఆర్‌డి దామోదరమ్మ,పంచాయితీ సెక్రటరీలు, సర్పంచులు,ఎంపిటీసీలు వివిదశాఖల అదికా రులు తదితిరులు పాల్గొన్నారు.

సర్వసభ్యసమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

## మ్యాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడమ్ షాపింగ్ ఫెస్టివల్
## - ఆగస్టు 11 నుంచి ఆగస్టు 15 వరకు
## - అదిరిపోయే ఆఫర్లు మీకోసం

మ్యాక్స్ షాపింగ్‌మాల్

షాపింగ్ చేసి వస్తున్న కస్టమర్లు

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంనగరంలో మ్యాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడం ఫెస్టివల్‌ను ప్రారంభించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్రీడమ్ షాపింగ్ ఫెస్టివల్ సందర్భంగా మరెక్కడా లేని విధంగా ఫ్యాషన్ ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఇక్కడ అద్భుతమైన ఆఫర్‌లను అందిస్తోంది. ఆగస్టు 11 నుంచి ఆగస్టు 15వరకు ఈ ఫెస్టివల్ అన్ని మ్యాక్స్ షోరూమ్స్‌లో అందుబాటులో ఉంటుంది. ఇందులో భాగంగా ఎంపిక శ్రేణిపై 1 కొంటె 1 ఉచితంగా పొందే ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. రాయితీ ఆఫర్‌లతో మీ వార్డ్‌రోబ్‌ను అప్‌గ్రేడ్ చేయడంలో థ్రిల్‌ను అనుభవించండి. మీరు మ్యాక్స్ ఫ్యాషన్స్ ఫ్రీడమ్ షాపింగ్ ఫెస్టివల్ లభించే అద్భుతాలను మిస్ అవ్వకండి.

## మహిళా కానిస్టేబుల్‌పై దాడి ఘటనలో ఎంతటి వారైనా అరెస్టు చేయాలి - ఎస్పీని కలిసిన సిపిఐ నేతలు

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో

ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌పై వైసీపీ కార్పోరేటర్ సాకే చంద్రశేఖర్ తన అనుచరులతో దాడి చేయడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్ర వారం జాఫర్ సహా ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శినారా యణ స్వామి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, సంతోష్‌కుమార్, రాజేష్‌గౌడ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతితో కలిసి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లా డుతూ.. అక్రమ మద్యం విక్రయిస్తున్న కారోపరే టర్‌ను సెబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అతని కోసం మరో కార్పోరేటర్ సాకే చంద్ర శేఖర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హల్చల్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజలు ఒటేస్తే ప్రజాప్రతినిధులుగా గుర్తింపు పొందిన వారు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, అలాకాకుండా పోలీస్‌స్టేషన్‌పై దాడికి దిగడం ఎంత వరకు సమంజసమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు రమణ, అల్లిపీరా, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకుడు రామాంజినేయులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుళ్లాయిస్వామి, నాయకులు మున్నా, రజాక్, ధనుంజయ, దుర్గ, శ్రీనివాస్, కృష్ణుడు, జానకీ, కుర్షిద తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నేత

## కూడేరులో వైయస్సార్ సున్నా వడ్డీ లాంచిగ్ కార్యక్రమం
## - ఎంపిడిఓ ఎంకే భాషా,వైస్ ఎంపీపీ సుబ్బమ్మ,ఏపిఎం రాజశేఖర్

కూడేరు,ఆగస్టు 11 ,ప్రభాతవార్త: స్థానిక మండల కేంద్రంలోని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ సున్నా వడ్డీ లాంచిగ్ కార్యక్ర మంలో మండల వ్యాప్తంగా మహి ళా సంఘాలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నాయి. విజేత మండల సమాఖ్య కార్యా లయము నందు లైవ్ టెలికాస్ట్ ప్రోగ్రాంకు హాజరైన మండల సమైఖ్య లీడర్ గంగమ్మ,ఏపిఎం రాజశేఖర్,ఈపిఓ,ఏపిఏం సుబద్రమ్మ,సిసిలు రమణ, మారెన్న,నాగప్ప,పార్వతిలు అనిమేటర్లు హాజరు కావడం జరిగింది. గ్రామాల లో అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ కార్యక్రమం జరిగిందని ఏటిఎం రాజశేఖర్ తెలియజేశారు.మండల వ్యాప్తంగా మొత్తం సవఘాలు 997కు సున్నా వడ్డి మంజూరు అయిన సంఘాల సంఖ్య 920 సంఘాలకు మంజూరైన మొత్తం కోటి 36 లక్షల 70 వేల రూపాయలు అయిందని తెలియజేశారు.

సమావేశంలో పాల్గొన్న మహిళలు,మండల అధికారులు

## టిడిపి కార్యకర్తలకు ఆర్థిక సాయం
## - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండాకు చెందిన టీడీపీ కార్యకర్తలు, మాజీ డీలర్ శీనానాయక్, రామచంద్రనాయక్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విష యం తెలుసుకున్న తెలుగు యువ తరాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి ఒక్కొక్కరికి 10 వేలచొప్పున 20వేలు ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరరు. ఆయన వెంట టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లా యప్ప, బిసి సెల్ నాయకులు బెస్త నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

## విద్యార్థులకు ఆల్ బెండజోల్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఆర్ఆర్‌సి ఆధ్వ ర్యం లోజాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కళాశాలలో ఆల్‌బెండజలోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంక్ మౌలి, ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.విష్ణుప్రియ, పి.సోమశేఖర్ విద్యా ర్థులకు నులిపురుగులు ఎందుకు ఏర్పడతాయి, వాటిని ఎలా నివారించాలి వాటి నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి..? వ్యక్తిగత పరిశుభ్రత ఎలా పాటించాలి..? ఆల్‌బెండజోల్ మాత్రలను ఎలా వాడాలి..? మొదలగు విషయాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు దుద్ పీర, హరి, రూపానంద్,రాజా, గౌతమ్, అశ్విని, దివ్యశ్రీ, అజయ్, నవీన్, తుకారం, సంతోషినాయక్, హితేశ్వర్‌నాయక్, మొదలగు వారు పాల్గొనిజాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించారు.



విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలు వేస్తున్న దృశ్యం

## పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు

నార్పల రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండలంలోని బొందలవాడ గ్రామంలో ఆజాదీకా అమృత్ మహో త్సవ్ నా భూమి – నా దేశం కార్య క్రమంలో భాగంగా గ్రామ ఉపసర్పంచు ఆలం వెంకటనర సానాయుడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి కాపాడాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు చెట్లు పచ్చగా వుంటే మానవులు కూడా ప్రశాంతంగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌వకుళ ఫౌండేషన్ ద్వారా మొక్కలకు 40 వేల రూపాయల విలువైన ట్రీ గార్డ్స్ ఉచితంగా అందచేశారు. గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు మట్టి సేకరించి ఎనర్జీ ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జునకు అందచేశారు. ఇందులో గ్రామ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయం ఉద్యోగులు, వార్డు మెంబర్లు దుగ్గిమి చంద్ర మౌళి, దాసరి సూరి, గంగానాయుడు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు ట్రీ గార్డెన్స్ అందచేస్తున్న దృశ్యం

## రైతులు చిరుధాన్యాలను ఎక్కువగా పండించి వాటిని తమ ఆరోగ్యానికి వాడాలి..జాతీయ వ్యవసాయ పరిశోదకులు

బుక్కరాయసముద్రం ఆగష్టు 11 ప్రభాతవార్త

రైతులు చిరుధాన్యాలను ఎక్కు వగా పండించి వాటిని పూర్తి గా అమ్ముకుండ తమ ఆరోగ్యానికి వా డాలని జాతీయ వ్యవసాయ పరిశోదకులు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం బుక్కరా యసముద్రం మండల పరిదిలోని ఆచార్య ఎన్‌జిరంగ వ్యవసాయ పరిశోదన స్థానం రేకులకుంట లో మూడురోజులపాటు సమగ్ర మెట్ట వ్యవసాయం, వాతావరణ సానుకూల యాజమాన్య పద్దతుల పై జరుగుచున్న శిక్షణ కార్యక్రమాలు ముగిశాయి.ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అథితులుగ శ్రీనివాసురావు తోపాటు డాక్టర్ సహదేవరెడ్డి,ప్రాజెక్టు డైరెక్టర్ ఆత్మ,మద్దిలేటి పశువిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తడాక్టర్ శ్రీనివాసనాయక్, ఉద్యాన పరిశోధకులు,డాక్టర్ సుబ్రమాణ్యం,డాక్టర్ సుప్రియ తదితిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు వ్యవసాయంలో రెట్టింపు ఆదాయం సాదించు టకు వర్షపు నీటి యాజమాన్యం,భూసారాన్ని పెంపొందించడమే మేలైన రకా లను సాగుచేయడం నీటి కుంటలు తవ్వించుకొనొ బెట్ట పరిస్థితులను ఎదుర్కోవడం చిరుధాన్యాలు సాగుచేయడం వ్యవసాయం అంటే పంట మాత్రమే కాదు పాడితో సహా సమగ్రమైన వ్యవసాయ విధానాన్ని పాటిస్తూ వ్యవసాయ అనుబంధ రంగాలను సమగ్రంగా జోడించి వ్యవసాయాన్ని వ్యాపార దిశలో ఆచరించినపుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు శాస్త్రవేత్త డాక్టర్ కేసి నటరాజ్,డాక్టర్ పి.రాదిక ,డాక్టర్ సివి చంద్రమోహన్‌రెడ్డి,డాక్టర్ అశోకుమార్,వెంకటరమణ,శ్రీనివాసులు శశికళ తదితిరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,రైతులు

## డీజిల్ పంపు స్థలాన్ని పరిశీలించిన జె.సి

బుక్కరాయసముద్రం, ఆగష్టు 11 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురం గ్రామం వద్దనున్న సర్వేనంబర్ 114=2 లోని 25 సెంట్ల భూమిలో ఎన్ హెచ్ 544 డికు సంబం దించిన పనులను విమిత్తం ఎస్ఆర్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో డీజిల్ పంపును తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు అనువైన సదరు భూమిని జాయింట్ కలెక్టర్ చేతన్‌గార్గ్ శుక్రవారం పరిశీలించారు.అనంతరం వారు మాట్లడుతు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నియమ నిబం దన మేరకు ఏర్పాటు చేయవలసిందిగా సంబందిత అదికారులను ఆదేశిం చారు.కాలుష్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. వారి వెంట తహవీల్దార్ రమాదేవి, డిప్యూటీ తహశీల్దార్ నారాయణ స్వామి,తదితిరులు పాల్గొన్నారు.

డీజిల్ పంపు స్థలాన్ని పరిశీలిస్తున్న జెసి చేతన్‌గార్గ్

## నా భూమి - నా దేశం శిలాఫలకం ఆవిష్కరణ

నార్పల రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నా భూమి – నా దేశం శిలాఫలకాన్ని శుక్రవారం ఆవిష్క రించారు. అనంతరం విద్యార్థులతో మొక్కలు నాటించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జెడ్‌పివైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల సర్పంచు మన్నిల సుప్రియ, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీధర్, చికెన్ గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ మన్నిల శివకృష్ణ, మజ్జిగ శంకర్, గవ్వల సాయి, శివ, తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## క్రీడా ప్రతిభ అవార్డులెంపిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

అనంతపురం స్పోర్ట్స్ జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని 2022-23 సంవత్సరంలో ఉత్తమప్రతిభ చూపిన క్రీడాకారులకు వారిని తయారు చేసిన ఐదు పాఠశాలకు అవార్డు ఇవ్వనున్నట్లు డిఇఓ సాయిరామ్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బి.సుగుణమ్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రకాశం జిల్లా నుంచి జాతీయ స్థాయి వరకు పాల్గొన్న విద్యార్థుల సర్టిఫికెట్లను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరించి ఈ నెల 16వ తేదిలోగా ఎస్‌జిఎఫ్ కార్యాలయానికి అందజేయాలని కోరారు.

# రుద్రంపేట పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే
## అనంత గురించి మాట

## సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం రూరల్,ఆగస్టు 11 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం కొడిమి గ్రామంలోని జగనన్న కాలనీ సమీపంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు 3నెలల్లో పూర్తికావడం జరుగుతుందని 11కెవి,33కెవి విద్యుత్ లైన్లు అనుసంధానం చేయడం వలన కొడిమి, రాచానపల్లి, నరసనా యనకుంట, నాగిరెడ్డిపల్లి,నారాయణపురం గ్రామాల్లోని రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా అవుతుందన్నారు. జగనన్న కాలనీ లో నిర్మాణమయ్యే 6,500 ఇళ్లకువిద్యుత్ అవసరాలు తీర్చేందుకు ఈ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయో గపడుతుందన్నారు. నియోజకవర్గంలో 20,351 మందికి హెచ్‌ఓడిఎస్ కింద అగ్రికల్చర్ సర్వీస్‌లు ఇచ్చామని వీటీ వలన ప్రతి రైతుకు ఒక ట్రాన్స్ ఫార్మర్ అందజేసేలా చర్యలు తీసుకుంటు ప్రతి రైతుకు 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుం టున్నామని తాగునీటీ పథకాలు, పంచాయితీ లకు,ప్రజల అవసరాలకు విద్యుత్ అందించే ందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు.ఈ కార్యక్ర మం లో మండల కన్వీనర్లు,ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైఎస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు,సర్పంచ్లు,చైర్మన్లు, డైరెక్టర్లు,వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే.

## రెండు మూడు రోజుల్లో హంద్రీనీవా కాలువకు నీరు

### -ఉన్నతాధికారులతో మాట్లాడిన అనంతరం విలేఖరులతో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 11 ప్రభాతవార్త
రెండు మూడు రోజుల్లో శ్రీశైలం జలాశయం నుండి హంద్రీనీవా కాలువకు నీటి విడుదల జరుగుతుందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్సీ సంబంధితశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన అనంతరం విలేఖరులకు వివరాలు వెల్లడించారు. హంద్రీనీవా కాలువకు నీటి విడుదలలో జాప్యం జరుగడంపట్ల రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు నీటి కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని నీటిని వెంటనే విడుదల చేయాలని అధికారులను కోరడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన సంబంధిత ఉన్నతాధికారులు నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ రైతుల ఇబ్బందులు, మీ విజ్ఞాపనను దృష్టిలో పెట్టుకొని నీటి పంపింగ్‌ను వెంటనే (శుక్రవారం నుంచే) ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. రెండు మూడు రోజుల్లో హెచ్ఎల్‌సీ కాలువలో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కనుందని తెలిపారు. ఈ ఏడాది శ్రీశైలం జలాశయానికి నీటి లభ్యత తక్కువ గా ఉన్న ప్పటికీ రైతుల సంక్షేమం దృష్ట్య నీటి విడుదలకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డికు ఎమ్మెల్సీ కృతజ్ఞతలు తెలియజేశారు. హంద్రీనీవా కాలు వకు నీటి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు నియోజ కవర్గంలోని రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

## వైద్యసేవల నుండి రాజకీయ సేవల వైపు డాక్టర్ కొంకల్లు కృష్ణమూర్తి

### 2024లో తెలుగుదేశం పార్టీ ఆశావాహుల్లో డాక్టర్ కొంకల్లు కృష్ణమూర్తి

మడకశిర ఆగష్టు 11 ప్రభాతవార్త; మడకశిర నియో జకవర్గ పరిధిలోని గుడి బండ మండలం కొంకల్లు గ్రా మానికి చెందిన డాక్టర్ కృష్ణ మూర్తి వైద్య వృత్తిలో ప్రజలకు సేవ చేసి 2014 నుండి ప్రత్య క్ష రాజకీయాలలో ప్రజాసేవ చేయ డానికి అడుగులు వేసినారు. డాక్టర్ కృష్ణమూర్తి ఉన్నత చదు వులు చదివి వైద్య వృత్తి లో నిరంతరం ప్రజలకు సేవ చేసి అటు ప్రజలకు ఇటు తెలుగుదేశం పార్టీకి అను కూలంగా ఉంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిరి హిస్తున్న పలు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలలో మమే కమై తిరుగుతున్నారు. మడకశిర నియోజకవర్గం ఎస్సీలకు కేటాయిం డంతో ఈసారి 2024 ఎన్నికల్లో తెలు గుదేశం పార్టీ తరపున పోటీచేయడానికి సిద్ధమయ్యారు. మారుమూల ప్రాంతమైన కొంకల్లు గ్రామం నుండి మడకశి రకు చేరుకొని స్థిరనివాసం ఏర్పాటుచేసుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్య ర్యంలో నిర్వహిస్తున్న యవగళం పాదయాత్ర, ఇదేంఖర్మ, మహాశక్తి చైతన్య రథ యాత్ర లాంటి పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రస్తుత ప్రభుత్వాన్ని ఎండ గడతూ గతంలో తెలుగు దేశం పార్టీ ప్రజలకు అందించిన సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ తనదైన శైలిలో ప్రజ లకు చేరవవుతున్నారు. మడకశిర తెలుగుదేశం పార్టీ తరుపున తాను టికెట్ ఆశిస్తున్నా నని తనకు అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అ ధ్యక్షుడు మాజీ ము ఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడుకి బయోడేటా ఇచ్చి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు, తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్య క్షుడు బి.కె. పార్థ సార థి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తిలు ఆశీర్వ దించి తనకు అవకాశం కల్పిస్తే తను ఒకసారి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా కొంకల్లు డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు.

నారాచంద్రబాబునాయుడు కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ కృష్ణమూర్తి

యువగళం పాద యాత్రలో నారా లోకేష్‌తో డాక్టర్ కృష్ణమూర్తి

గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తిలతో డాక్టర్ కృష్ణమూర్తి

## హెచ్ఎల్‌సికి గండి ఎవరికీ పట్టదేమండి - మాజీ మంత్రి కాలవ ఆవేదన

బొమ్మనహాళ్, ఆగస్టు 11 ప్రభాతవార్త
తుంగభద్ర ఎగువ కాలువకు అత్యవసర మరమ్మత్తులపై వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండి పడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన తుంగభద్ర ఎగువ కాలువ 113వ కిలోమీటరు సమీపంలో అండర్ టన్నెల్ దగ్గర లీకేజీని టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అనంతరం జిల్లాకు జీవనాధారమైన తుంగభద్ర ఎగువ కాలువకు కనీస మరమ్మత్తులు చేయలేని దయనీయమైన పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. నాలుగేళ్లుగా పాలకులు హెచ్ఎల్‌సి కాలువను పట్టించుకోకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సాగునీటి ప్రాజెక్టులపై ఏ మాత్రం వద్ధ లేకుండా వృథాగా పోతున్న నీరే సాక్ష్యమన్నారు. తెల్లవారు జామున ఒంటిగంట సమయంలో పైపింగ్ ఏర్పడితే ఇంత వరకు ఒక్క ప్రజాప్రతినిధి కూడా రాకపోవడం అత్యంత బాధ్యతా రహిత్యమన్నారు. వృధా అవుతున్న నీటిని అరికట్టేప్రయత్నాలు కూడా ఇంత వరకు చేయలేదన్నారు. సాగునీటిపైన, అనంతపురంజిల్లా రైతు ప్రయోజనాల పైన వైసీపీ ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదన్నారు. హెచ్ఎల్‌సి కాలువ దుస్థితిపై తాను అనేక సార్లుజిల్లా కలెక్టర్‌కు, ముఖ్యమంత్రికి లేఖలు రాసినా స్పందించ లేదన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ మరమ్మత్తుల కు నాలుగేళ్లుగా ఒక్క రూపాయి కూడా మం జూరు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని తుంగభద్ర ఎగువ కాలువకు ఆధునీకరణ తోపా టు తక్షణ మరమ్మత్తులు చేయాలని కాలువ డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ బలరా మిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కేశవరె డ్డి, అనిల్, ఉద్దేహాళ్ నవీన్, బాబు, సంగప్ప, అప్పారా వు, కేశప్ప, దేవగిరి గోవిం ద్, హరేసముద్రం తిప్పేస్వామి, ఆనంద్, నాగరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాలువ గట్టును పరిశీలిస్తున్న మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు

## నా భూమి.. నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి,
ఆగస్టు 11 ప్రభాతవార్త
నా భూమి నా దేశం అనే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి శుక్రవారం ఆలూడి గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూమి నీటి యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. గడపగడప కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమ్మాలను వివరించడంతోపాటు ప్రతి ఇంటికీ ప్రభుత్వం ఎంత సంక్షేమాన్ని చేరవే సిందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేశారు. కరపత్రాలతో రైతు భరోసా పెన్షన్, అమ్మఒడి, చేయూత, సున్నావడ్డీ ఇలాంటి వాటి లబ్ది వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జమానుల్లా ఖాన్, ఎంపిపి రేణుకా కామరాజు, ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఏపిఎం సురేష్, ఉపాధి ఉద్యోగులు పాల్గొన్నారు.

: ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి, ఆగస్టు 11 ప్రభాతవార్త
శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రం స్థానిక సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో మంత్రి గుమ్మనూరు జయరామ్‌తో కలిసి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన.. చేపట్ట వలసిన అభి వృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. అంతకు ముందు ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## 4వ విడత సున్నా వడ్డీ క్రింద రూ.52.38 కోట్ల లబ్ధి

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త
శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 36,928 స్వయం సహాయక సంఘాలకు గాను 3,91,440 మంది మహిళ లకు సున్నా వడ్డీ పథకం క్రింద రూ.52.38 కోట్లు లబ్ధి చేకూరినట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలియజేశారు. శుక్రవారం స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకుల్లో మహిళలు తీసుకున్న రుణాలకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి డా.బి.ఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురం మండలం జనుపల్లి గ్రామంలో బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, కదిరి శాసన సభ్యులు సిద్ధా రెడ్డి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జడ్పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా చైర్‌పర్సన్ లక్ష్మనరసమ్మ, తదితరులు పాల్గొన్ని వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్‌ను మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా అందించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం

మేగా చెక్‌ను అందిస్తున్న దృశ్యం

## వెన్నపూస జీవన్‌రెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం రూరల్ మండ లం కామారుపల్లికి చెందిన వెన్నపూస చంద్రశేఖర్‌రెడ్డి కుమా రుడు వెన్నపూస జీవన్‌రెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నివాళి అర్పించారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న జీవన్‌రెడ్డి గురు వారం రాత్రి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం కామారుపల్లికి వెళ్లి జీవాన్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుమారుడు లేని లోటు తీర్చలేనిదని, తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే ధైర్యంచెప్పారు.

వెన్నపూస జీవన్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి →

## అడిగిన వెంటనే పని సిద్ధంగా ఉండాలి

### - జీవనోపాదులు పెంచాలి, పేదరికం పోగొట్టాలి - సోషల్ ఆడిట్‌లో బోగస్‌కు ఆస్కారం ఇవ్వరాదు
### - పిఆర్ ఆర్‌డి కమీషనర్ ఎ.సూర్యకుమారి - కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 11 ప్రభాతవార్త
ఉపాధి హామి పథకంకు అనుగుణంగా అడిగిన వెంటనే పని కల్పించాలని పిఆర్ ఆర్‌డి కమీషనర్ ఎ.సూర్యకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అమలుపై అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎపిడిలు, ఎపిఒలతో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో కలిసి పిఆర్ ఆర్‌డి కమీషనర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఆర్ ఆర్‌డి కమీషనర్ మాట్లాడుతూ ఉపాధి హామి పథకం అత్యంత ముఖ్యమైందన్నారు. ఉపాధి హామి కింద ఒక కార్యక్రమం చేపడితే దీర్ఘకాలం ఉపయోగముండేలా చూడాలని, పేదరికం పోగొట్టేలా, జీవనోపాదులు ఎలా పెంచాలో చూడాలని, ఈ విషయమై అధికారులు మన సుపెట్టి బాధ్యతగా పనిచేయాలన్నారు. ఎంపిడిఒలు మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్‌కు కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం పిటిషన్లకు సంబంధించి ప్రిమెచ్యూర్‌గా పిటిషన్లను క్లోచ్ చేయరాదని, పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం అయిన తరువాత పిటిషన్లు పరిష్కరించామని క్లోజ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ఉపాధి హామి కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామికి సంబంధించి లేబర్ కాంపోనెంట్, మెటీరియల్ కాంపోనెంట్ లక్ష్యాలను పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఈజిఎస్ డైరెక్టర్లు చిన్నతాతయ్య, హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ అశోక్, ఈజిఎస్ జాయింట్ కమీషనర్ శివప్రసాద్, హార్టికల్చర్ జాయింట్ కమీషనర్ అశోక్‌కుమార్, హార్టికల్చర్ డిప్యూటి కమీషనర్ భవాని, డ్వామా పిడిలు వేణుగోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, జెడ్‌పి సిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ ఎస్ఇలు భాగ్యరాజ్, గోపాల్‌రెడ్డి, డిపిఒ ప్రభాకర్‌రావు, జిల్లాల ఎపిడిలు, ఎపిఒలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్య స్థాపన చేపడుతున్న సీఎం జగనన్న

### - గడప గడపకు ఘన స్వాగతం

గుమ్మగట్ట.ఆగస్టు 11,ప్రభాతవార్త: గుమ్మగట్ట మండలం పరిధిలోని భూతయ్యదొడ్డి,చెరువు దొడ్డి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం విప్ రాయదుర్గం నియోజకవర్గ శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అర్హులైన వారు ఎవరైన ఉంటే వారిని గుర్తించి సం క్షేమ పథకాలు అందేవిధంగా చూడాలన్నారు.నిత్యం ప్రజల కో సం కష్టపడే నాయకుడు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అలాంటి నాయకున్ని మనం మరలా ముఖ్య మంత్రిని చేసుకో వాలని ప్రజలను ఆయన కోరారు.కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను,గ్రామ స్వరాజ్య స్థాపన చేపడుతున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైసీపీ పార్టీ అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేష్,జిల్లా గ్రివెన్స్ సెల్ అధ్యక్షులు గౌని లక్ష్మికాంతరెడ్డి,క్లాస్‌వన్ కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి,వైస్ ఎంపీపీ శిరిగే జయమ్మ రామాంజ నేయులు, రామప్ప, సర్పంచ్‌లు రమేష్,ఉమేష్, ఎంపిటిసిలు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విప్ కాపు

ఘనంగా స్వాడతం పలుకుతున్న చెరువు దోడ్డి ప్రజలు

## సందులు...జీవనానికి ఇబ్బందులు..!

### ః ఇరుకు వీధుల్లోనే నివాసం - అత్యవసర సమయాల్లో అవస్థ

యాడికి,తాడిపత్రి,ఆగస్టు11,ప్రభాతవార్తః మండల కేంద్రమైన యాడికిలో పెరుగుతున్న ఇరుకు సందుల్లో ద్విచక్ర వాహనాలు తప్ప నాలుగు చక్రాల వాహనాలు వెళ్లలేని దుస్థితి ఏర్పడు తోం ది. ప్రణాళిక లేకుండా ఇష్టారాజ్యంగా భవనాలు నిర్మిస్తుండటం, దీనికి కొందరు అధికారులు, పాలకులు వంత పాడుతుండటం ప్రధాన కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణ ప్రణాళిక ప్రకారం ప్రధాన వీధిలోని రోడ్లు 40 అడుగులు, అంతర్గత వీధిలోని రోడ్లు 20 అడుగులు వెడల్పు తగ్గరాదు. అయితే మండల కేంద్రంలో అయిదు నుంచి పది అడుగుల వెడల్పుకు మించని రోడ్లున్న వీధులు కోకొల్లలు. ఈ రోడ్లలో అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలో 5 వేలకు పైగా భవనాలు, ఇళ్లు ఉండగా వీటిలో 70 శాతం భవనాలకు ప్రణాళిక అనుమతులు లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇదే పట్టణానికి శాపంగా మారింది.

ఉన్న స్థలాల్లోనే ఇబ్బడిముబ్బడిగా ఇళ్ల నిర్మిస్తుండటంతో వీటి మధ్య రహదారి కోసం ఎంత స్థలం విడిచిపెట్టాలో పట్టించుకోకుండానే అధికారులు అనుమతులు ఇచ్చేస్తున్నారు. లాలాలవీధి, మఠంవీధి, మాలవీధి, కొండకిందగేరి, పాండురంగ స్వామి వెనుక వీధి, అంకాలమ్మవీధి, రామస్వామి గుడివీధి తదితర వీధుల్లో 90 శాతం ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి. దుకాణాలు ఎక్కువగా ఉన్న వైశ్యావీధి,పెద్దమ్మగుడి వీధుల్లో రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే ట్రాఫిక్ ఆగిపోవాల్సిందే. మాలవీధి, కొండకిందగేరి,మఠంవీధి, పాండుర ంగస్వామి వీధుల్లో అయితే మరీ దారుణం. ఇక్కడ అయిదడుగుల రోడ్లే పెద్దదిక్కు. అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రులకు వెళ్లాలన్నా, నీటి ట్యాంకర్లు రావాలన్నా వెళ్లలేని పరిస్థితి. ఇరుకు వీధుల్లోని పట్టణ ప్రజలు తమ దైనందిన జీవనాన్ని అతి కష్టం మీద నెట్టుకొస్తున్నారు. వీధుల విస్తరణ ప్రక్రియ ఒట్ల రాజకీయంతో కలగానే మిగిలిపోతోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

మాలవీధిలో దారిని మూసేస్తున్న నిర్మాణాలు

నాలుగు చక్రాల వాహనాలు వెళ్లడానికి వీలులేని మఠంవీధి

## రాయలసీమ కింగ్స్ జెర్సీ,థీమ్ విడుదల

### - ఏపిఎల్ ట్రోఫీని సాధిస్తాం హనుమాన్ విహారి - బి.నాగభూషణ్ రెడ్డి రాయలసీమ కింగ్స్ సీఈఓ

అనంతపురం,క్లాక్‌టవర్ 11,ప్రభాతవార్త: అనంతపురం నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కాలేజ్ గ్రౌండ్‌లో శుక్రవారం సాయంత్రం రాయలసీమ కింగ్స్ జెర్సీ,థీమ్ లాంచ్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రాయలసీమ కింగ్స్ జట్టుకు కెప్టెన్ హనుమాన్ విహా రి భారత క్రికెటర్, విజయభాస్కర్‌రెడ్డి అడిషనల్ ఎస్పి,రాయలసీమ కింగ్స్ జట్టు సీఈఓ బి.నాగభూషణరెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమాన్ విహారి మాట్లా డుతూ అనంతపురంకు రావడం చాలా సంతోషంగా ఉంది అని రాయలసీమ జట్టు ఆర్‌డిటి స్టేడియంలో ప్రాక్టిస్ సెషన్ భాగజరుగుతుంది అని అన్నారు.ఈ సారి రాయలసీమ కింగ్స్ జట్టు ఏపిఎల్ ట్రోఫిని కచ్చితంగా సాధిస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు.క్రికెట్ రాణించాలంటే డబ్బే ముఖ్య కాదని నేనే ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వాడినని కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. విజయభాస్కర్‌రెడ్డి ఏఎస్పి మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఏపిల్ లాంటి క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించడం వల్ల మారుమూల క్రీడాకారులు వెలుగులోకి వస్తార న్నారు. సీఈఓ నాగభూషన్‌రెడ్డి మాట్లా డుతూ రాయలసీమలో ప్రతిభ ఉన్న యువ క్రీడాకారులను గుర్తించి,ప్రోత్సహించడమే లక్ష్యంగా రాయలసీయ కింగ్స్ టీం పనిచేస్తుందన్నారు.సీమ ప్రజలు ప్రోత్సహం అందించాలని,జట్టు ఓనర్ దశరథరామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమం ఇంత ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతపురం నగరంలోని యువ క్రికెటర్లు, క్రీడాభిమానులు,మహిళా క్రికెటర్లు,పాత్రికేయ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాయలసీమ కింగ్స్ జట్టుతో అడిషనల్ ఎస్పి విజయభాస్కర్‌రెడ్డి

రాయలసీమ కింగ్స్ జట్టుతో అడిషనల్ ఎస్పి విజయభాస్కర్‌రెడ్డి

## వర్షాకాల సమావేశాల ముగింపు సందర్భంగా సమావేశం

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో
పార్లమెంట్ వర్షాకాల సమా వేశాల ముగింపు సందర్భ గా పార్లమెంట్‌లోని లోక్‌సభ స్పీకర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమా వేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, కేంద్ర శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, అనంతపురం పార్లమెంట్ సభ్యులు హాజరయ్యారు.

## ఇంటింటి ఓటర్ సర్వే

### - గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంటింటికీ ఓటరు సర్వే శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబబు నాయుడు ఆదేశాల మేరకు శింగనమల టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు, తొలగింపును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, విఆర్ఓ తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వే చేస్తున్న దృశ్యం

## తెలుగు భాషకు వెలుగులు తెద్దాం